

# హైదరాబాద్ వార్త

ఆలయాలకు పోటెత్తిన భక్తులు ■ బోనం సమర్పించిన జనం
పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల ■ పూనకాలతో నగరంలో ఆధ్యాత్మిక శోభ

# బోనమెత్తిన భాగ్యనగరం



- లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారికి తొలిబోనం సమర్పించిన మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు
- లాల్‌దర్వాజ అమ్మవారికి రేవంత్, దత్తాత్రేయ, డాక్టర్ లక్ష్మణ్ ప్రత్యేక పూజలు
- లాల్‌దర్వాజ బోనాలకు భారీగా తరలివచ్చిన భక్తులు
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి,తలసాని
- సింహవాహిని మాతా మహంకాళి ఆలయంలో ఘనంగా బోనాల వేడుకలు



లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారికి తొలిబోనం సమర్పించిన మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల వేడుకలు ఆదివారం హైదరాబాద్‌లో వైభవంగా జరిగాయి.బోనాల జాతరతో నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆషాడమాసం చివరి ఆదివారం పాతబస్తీలో లాల్‌దర్వాజా సింహవాహినీ అమ్మవారి బోనాల ఉత్సవం కన్నులపండువగా జరిగాయి.తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తారు. మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రులకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆలయానికి వచ్చారు. కాగా అమ్మవారికి మొదటి బోనాన్ని మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ కుటుంబసభ్యులు సమర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, సహా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.







హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బోనాల జాతర ఘనంగా నిర్వహిస్తు న్నామని, బోనాలను ప్రభుత్వం అధికార పండుగగా జరుపుతోందన్నారు. దేవాలయాలకు నిధులు ఇచ్చే ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. అమ్మవారి దయ అందరిపై ఉండాలని, లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, పనులు ప్రారంభం అవుతాయని మంత్రి చెప్పారు.

పాతబస్తీలోని లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాల్లో భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ సందడి చేశారు. మహంకాళీ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మిథాలీ లాల్‌దర్వాజ బోనాల జాతరకు రావడం ఇదే మొదటిసారన్నారు. 115 ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందరికీ బోనాల పండగ శుభాకాంక్షలు తెలిపారు.

కూకట్‌పల్లి పరిధిలో మూసాపేట్ చిత్తారమ్మ దేవాలయంలో మాజీ ఎంపి, బిజెపి నాయకురాలు విజయశాంతి అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సరన్‌కుమార్, స్థానిక కార్పొరేటర్ మహేందర్‌తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే పాతబస్తీలో 16 ఉమ్మడి దేవాలయాల్లో భక్తులు పెద్దఎత్తున రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. గౌలిపురలోని ముత్యాలమ్మ టెంపుల్ (భారతమాత మహంకాళి మందిరం),దూద్‌బౌలి పయనీర్ ముత్యాలమ్మ టెంపుల్‌లో బిజెపి సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపి విజయశాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాగ్యలక్ష్మీ టెంపుల్, అక్కన్న మాదన్న మహంకాళి మందిరంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి,తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మిరాలంమండిలోని మహంకాళేశ్వర టెంపుల్‌కు మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పోలీసుల అదుపులో చీకోటి ప్రవీణ్ భద్రతా సిబ్బంది..** క్యాసినోలు నిర్వహిస్తూ గతంలో పోలీసులకు చిక్కిన చీకోటి ప్రవీణ్ మరోసారి వివాదాల్లో నిలిచారు. బోనాల సందర్భంగా లాల్‌దర్వాజ అమ్మవారిని ఆదివారం చీకోటి ప్రవీణ్ దర్శించుకున్నారు. ఈ క్రమంలో ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది గన్‌తో ఆలయంలోకి వెళ్లే ప్రయత్నం చేశారు. భద్రతాసిబ్బంది వద్ద గన్‌ను గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గన్‌లైసెన్స్‌లపై ఆరాతీస్తున్నారు.



సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించ డానికి వచ్చిన క్రికెటర్ మిథలీరాజ్

## సత్యాలు వెలుగులోకి తెచ్చేవారే రచయితలు

**శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలుకలూరి ఇనాక్**



విజేతలకు బహుమతులను అందజేస్తున్న కొలకలూరి ఇనాక్, రమణ, రామకృష్ణారావు, ఎం.వెంకటరమణ, సుబ్బారావు

నాంపల్లి, జూలై 16 ప్రభాతవార్త : ఏదో కాలక్షేపానికి వ్రాసేవారి రచనలే కావని, అవి కాలకాలం నిలవవని, నవ్యాజంలోని కఠిన సత్యాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చేవారే నిజమైన రచయితలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సాహితీకిరణం సౌజన్యంతో కొసరాజు ఆర్తి, జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు కె.జాహ్నవి జయంతిని పురస్కరించుకొని ట్రస్టు కార్యాలయంలో సీనియర్ సంపాదకుడు బైస దేవదాసు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య కొలకలూరి ఇనాక్ గౌరవ అతిథులు డా. వై.రామకృష్ణారావు, పొత్తూరి సుబ్బారావు, పొత్తూరి జయలక్ష్మి తదితరులతో కలిసి ఇటీవల అనాథ బాలలు అవస్థలు అనే అంశంపై ట్రస్టు నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీలో విజేతలు డా. ఎం.రవిచంద్ర, ఎం.శ్రీనివాస రావు, బి.భాస్కర్, పి.శ్రీనివాసరావు, పి.సీతారా మరాజు, పి.పెంచలయ్య, సుప్రసిద్ధ రంగస్థల నటుడు మల్లాది వెంకటరమణ, బి.కళాగోపాల్‌లను ఘనంగా సత్కరించి బహుమతులను ప్రదానం చేశారు. ఇదే అంశంపై వెలమకన్ని రమణ నిర్వహణలో జరిగిన కవిసమ్మేళనంలో మౌనశ్రీ మల్లిక్, ఎస్వీ రఘువీర్‌ప్రతాప్, డా. విద్యాధర్‌రావు, విఎస్‌వి.ప్రసాద్, ఎం.బాలగంగాధరయ్య, అంజన్‌కుమార్, మాధవి, సుబ్బాయమ్మ, ఎం.అలివేణి, ఎం.అరుణకుమారి, సోమయాజులు తమ కవితలను వినిపించారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు కొసరాజు సామ్రాజ్యం కొలకలూరి ఇనాక్ మాతృమూర్తి విశ్రాంతమ్మపై వ్రాసిన ప్రశంసాపత్రాన్ని డా. వై.రామకృష్ణారావుకు బహూకరించారు.

## ఆర్టీసిలో ఎన్నికలు నిర్వహించాలి

**'దశాబ్ది ఉత్సవాలు-ఆర్టీసి సంస్థ పరిస్థితి, కార్మికుల పనిపరిస్థితులపై' రౌండ్‌టేబుల్ సమావేశం**



ప్రసంగిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రకన్వీనర్ డి.సుధాకర్

చిక్కడపల్లి, జూలై 16 ప్రభాతవార్త: బిఆర్‌ఎస్ ప్రభుత్వం వెంటనే ఆర్టీసిలో ఎన్నికలు నిర్వహించాలని ఆర్టీసీ జేఏసీ సమావేశం తీర్మానించింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిఎస్‌ఆర్టీసి జేఏసీ ఆధ్వర్యంలో 'దశాబ్ది ఉత్సవాలు-ఆర్టీసి సంస్థ పరిస్థితి, కార్మికుల పనిపరిస్థితులపై' రౌండ్‌టేబుల్ సమావేశం జేఏసీ చైర్మన్ కె.రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. వెంటనే ఆర్టీసిలో ఎన్నికలు నిర్వహించాలని, వేతన సవరణ జరపాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే అక్రమ రవాణా అరికడ్తామని చెప్పిన సిఎం కెసిఆర్ అక్రమ రవాణాను అరికట్టకుండా విస్తరించడానికి సహకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏఐటియుసి నాయకుడు వివిఎస్.బోస్, సిఐటియు నాయకుడు పాలడుగు భాస్కర్, ఎఐటియుసి నేత నర్సింహ, ఎంసిపిఐ(యు) నేత టి.అనీల్‌కుమార్, ఐఎఫ్‌టియు నేత శ్రీనివాస్, సుమన్, తేజ, ఆల్ బహుజన ఎంప్లాయిస్ యూనియన్, పౌరహక్కుల నేత నారాయణరావు, ఆర్టీసి జేఏసీ నేతలు ఇ.వెంకన్న, వీరాంజనేయులు, డి.గోపాల్, పిఆర్.రెడ్డి, మంగ, బి.జక్రయ్య, కె.రాంరెడ్డి పాల్గొన్నారు.

### కెటిఆర్‌కు ఈశ్వరచంద్ర కర్ణాటక భాషాంగ సంగీతం గ్రంథాంకితం

రవీంద్రభారతి, జూలై 16 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సమర్పణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సంగీత కళాకారుడు ఎం.ఆర్.ఎం.ఈశ్వరచంద్ర విద్యాసాగర్ రచన, సంగీత, గానంలో రూపొందిన భాషాంగ సంగీతం గ్రంథాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అంకితమిచ్చారు. అనంతరం ఈశ్వరచంద్ర తాను రచించిన శ్రీరంగనాథస్వామి వారి ద్వాదశ శాస్త్రీయ భాషాంగ జన్యరాగ కీర్తనలు నెమలి గుందముపైన; శ్రీరంగ ధామము; రంగేశనీమది; కరుణాసాగర; పాదదాసుల బ్రోవ; మాధవ గోవిందకృష్ణ తదితరాలను వీనులవిందుగా ఆలపించి ఆహుతులను ఆధ్యాత్మికలోకం భక్తిమార్గంలో విహరింపజేశారు.



## త్వరలో నగర రోడ్లపై ఎలక్ట్రిక్ బస్సులు

**మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్లు లేని మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు**

**ఐటీ కారిడార్‌ను అనుసంధానం చేసేలా రూట్లు ఖరారు**

హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ, ఇంధన ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఇప్పుడు ఎలక్ట్రిక్ వాహనాల ప్రాధాన్యత పెరుగుతోంది. నగరంలో విద్యుత్ ఆధారిత బస్సులను తీసుకువచ్చేందుకు టిఎస్ ఆర్టీసి సన్నద్ధమవుతోంది. మరో రెండు వారాల్లో ఎలక్ట్రిక్ బస్సులు హైదరాబాద్ నగరంలో రోడ్డెక్కనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సులు తిరిగే రూట్లకు టిఎస్‌ఆర్టీసి అధికారులు ఖరారు చేశారు. మెట్రో, ఎంఎంటిఎస్ రైళ్లు లేని మార్గాల్లో, ఐటీ కారిడార్‌ను అనుసంధా నం చేసేలా రూట్లను నిర్ణయించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులను తొలి విడతగా మియాపూర్, కంటోన్మెంట్ డిపోలకు కేటాయిస్తున్నారు. కంటోన్మెంట్ డిపోకు కేటాయించే బస్సులు, జేబీఎస్, సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్, ఎల్బీనగర్, ఇబ్రాహీంపట్నం రూట్లోనూ, 47 ఎల్ నెంబర్‌పై సికింద్రాబాద్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, చెక్‌పోస్ట్, ఫిలింనగర్, ఉస్మానియాకాలనీ, మణికొండ రూట్లోనూ తిరగనున్నాయి. మియాపూర్ డిపోకు కేటాయించే బస్సులు, బాచుపల్లి, జెఎన్టీ యూ, కేపీహెచ్‌బి, హైటెక్ సిటీ, బయోడైవర్సిటీ, గచ్చిబౌలి, వేవ్‌రాక్ రూట్లోనూ ప్రగతినగర్, జెఎన్టీయూ, హైటెక్‌సిటీ, బయోడైవర్సిటీ, విబిఐటీ రూట్లో తిరగనున్నాయి.

## అమ్మవారి దయవల్ల తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్**



అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

చిక్కడపల్లి, జూలై 16 ప్రభాతవార్త: అమ్మవారి దయవల్ల తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అందరిని చల్లగా చూడాలని కోరుకోవడం జరిగిందని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభసభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ అమ్మవారి ఆలయాలను బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గుండగొని భరత్‌గౌడ్‌తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు అంతకుముందు స్వాగతం పలికి అర్చనలు, తీర్థప్రసాదాలను అందించారు. తెలంగాణ ప్రజలంతా ఆనందోత్సాహాలతో ఉండాలని, రైతులు తమ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. కోరినకోర్కెలు తీర్చే అమ్మవారు ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు అని డాక్టర్ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, మహంకాళి జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మద్దూరి శివాజీ, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, ఓబీసీ నేత సంజయ్ గనాటే, బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేశ్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న అండర్ వాటర్ టన్నెల్ ఎక్స్‌పో

**రంగు రంగుల చేపలను మళ్లీ మళ్లీ చూస్తున్న చిన్నారులు**



బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టెన్నెల్‌లోని రంగు రంగుల చేపలను ఆసక్తిగా చూస్తున్న ప్రజలు

నార్సింగి, జూలై 16 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో ఏర్పాటు చేసిన "అండర్ వాటర్ టన్నెల్ ఎక్స్‌ఫో" ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది. రంగు రంగుల చేపలు, కనుల విందు చేసే పెద్ద చేపలు, తలపై నుంచి పాకే మత్స్యాలు చూపరుల మనస్సులను ఇట్టే దోచేస్తున్నాయి. ఎన్ని మార్లు చూసినా మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఆక్వేరియాలు ప్రజలను ఇట్టే కట్టిపడేస్తున్నాయి. టన్నెల్ లోపలికి వెళ్లి కనుల విందు చేసే చేపలను చూస్తుంటే మనం సముద్ర గర్భాన ఉన్నామా అన్న ఫీలింగ్ కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. అండర్ వాటర్ టన్నెల్‌లో ఏర్పాటు చేసిన చేపలను ఎన్ని సార్లు చూసినా తనివి తీరడం లేదని చూసిన వారు తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10.గంటల వరకు వందలాది మంది ప్రజల తమ బిడ్డలను తీసుకొని ఇక్కడికి వచ్చి కాలక్షేపం చేసి వెళ్తున్నారు. చేపలతో పాటు అన్ని రకాల ఆట వస్తువులు, హ్యాండ్లూమ్ దుఖాణాలు, తిను బండారాలు లభించడంతో పిక్నిక్‌కు వచ్చిన ఫీలింగ్ కలుగుతుందని ఇక్కడికి వచ్చిన ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**మనస్సును దోచేస్తున్న మత్స్యాలు..** 180.డిగ్రీల కోణంలో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టన్నెల్‌లో సముద్రపు అడుగున జీవించే 550.రకాల చేపలు చేస్తున్న సందడి ప్రజల మనస్సులను ఇట్టే దోచేస్తున్నాయి. సముద్ర జాతికి చెందిన అపరిమా, పిరానా, రెడ్‌టెల్, క్యాట్‌ఫిష్, సిల్వర్ షార్క్, అరపైమా, లయన్, రెడ్‌టైల్, ఆస్కార్, జీబ్రా, టైగర్, షార్క్ జాతులు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. సింగపూర్, మలేషియా, దుబాయ్ వంటి దేశాలలో లభించే చేపలు హైదరాబాద్ నగర శివారుల్లోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో ఏర్పాటు చేయడంతో సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రకాల చేపలు, మన పక్క నుంచి, తల పైనుంచి ఈదుతూ పోతుంటే సముద్రంలో ఉన్న అనుభూతే కలుగుతుందని పేర్కొంటున్నారు. **ఎక్కడుందంటే..** లంగర్‌హౌస్ నుంచి తెలంగాణ పోలీసు అకాడమికి వెళ్లే రేడియల్ రోడ్డుపై బండ్లగూడ జాగీర్ బస్టాపుకు సమీపంలోనే ఉంది. జీఆర్‌కే ఫంక్షన్‌హాల్‌కు కుడివైపున ఉన్న మైదానంలో ఏర్పాటు చేశారు. హైదరాబాద్ కొత్త బస్టాండ్ నుంచి తాండూరు, కొడంగల్, వికారాబాద్, పరిగి, సేడం, గుల్బర్గా, యాదగిరి, చేవెళ్ల, మొయినాబాద్, కాళీమందిర్, చిల్కూరు ప్రాంతాలకు వెళ్లే ఏ బస్సు ఎక్కినా బండ్లగూడ బస్టాపు వద్ద ఆగుతుంది. ఈ అండర్ వాటర్ టన్నెల్‌లోకి ప్రవేశించేందుకు రూ.150. వసూలు చేస్తున్నారు.

# పట్టాలెక్కనున్న పాతబస్తీ మెట్రో

- నెలరోజులలో భూసేకరణ నోటీసులు జారీ
- ఎంజీబీఎస్-ఫలక్‌నుమా మార్గంలో 5.5 కిలోమీటర్లలో 5 మెట్రో స్టేషన్లు
- సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్‌గంజ్, ఫలక్‌నుమా స్టేషన్లుగా పేర్లు ఖరారు
- 103 మతపరమైన, ఇతర సున్నితమైన మార్గంలో మెట్రో పనులు
- మెట్రో కారిడార్‌కు 80 అడుగుల రోడ్డు విస్తరణ
- స్టేషన్ స్టేషన్ల వద్ద 120 అడుగుల విస్తరణ







హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త : పాతబస్తీ మెట్రో త్వరలో పట్టాలు ఎక్కనుంది. ఎంజీబీఎస్-ఫలక్‌నుమా మార్గం నిమిత్తం 5.5 కిలోమీటర్ల మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాతబస్తీలో మెట్రో రైలు పనులు చేపట్టేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) సన్నాహక పనులను ప్రారంభించింది. పాత నగరంలో ఐదున్నర కిలోమీటర్ల బ్యాలెన్స్ మెట్రో అలైన్‌మెంట్ ఎంజిబిఎస్ నుండి దారుల్షిఫా జంక్షన్, పురానీ హవేలీ, ఇత్తేబార్ చౌక్, అలీజాకోట్ల, శాలిబండ, శంషీర్‌గంజ్, అలియాబాద్ మీదుగా ఫలక్‌నుమా వరకు ఉంటుంది. ఈ మెట్రో రైల్ మార్గంలో 5 స్టేషన్లు ఉంటాయి. సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్‌గంజ్, ఫలక్‌నుమా ఉంటాయి. మెట్రోస్టేషన్లు సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్‌లకు 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ఈ రెండు స్టేషన్లకు నగరంలో ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా వాటి పేర్లు పెట్టడం జరిగిందని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. 21 మసీదులు, 12 దేవాలయాలు, 12 అషూర్ఖానాలు, 33 దర్గాలు, 7 స్మశానవా టికలు, 6 చిల్లాలతో సహా మొత్తం 103 మతపరమైన, ఇతర సున్నితమైన నిర్మాణాలు ఈ మెట్రో రైలు మార్గంలో ఉన్నాయి. కర్వేచర్ సర్దుబాటు, వయాడక్ట్ డిజైన్, ఎత్తులు, మెట్రో పిల్లర్ లోకేషన్‌లలో తగిన మార్పు మొదలైన ఇంజనీరింగ్ పరిష్కారాల ద్వారా, నాలుగు తప్ప మిగిలిన అన్ని మతపరమైన, సున్నితమైన నిర్మాణాలు పరిరక్షించబడ్డాయని ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు మిగిలిన నాలుగు మతపర మైన నిర్మాణాలను కూడా కాపాడేందుకు మెట్రో అలైన్‌మెంట్‌కు ఇంజినీరిం గ్ పరిష్కారాలు జరుగుతున్నాయి. మతపరమైన, సున్నితమైన నిర్మాణాలను కాపాడేందుకు, రోడ్డు విస్తరణ 80 అడుగులకు పరిమితం చేయబడుతుంది. కానీ నగరంలోని మిగిలిన ప్రాంతాల్లో మొదటి ఫేజ్ ప్రాజెక్ట్ నుండి పాఠాలు నేర్చుకోవడం ద్వారా స్టేషన్ స్థానాల్లో మాత్రం రహదారిని 120 అడుగులకు విస్తరించడం జరుగుతుంది. విస్తరణలతో ఎఫెక్ట్ అయ్యే దాదాపు 1000 ఆస్తుల వ్యక్తిగత స్కెచ్‌ల తయారీ ప్రారంభించబడిందని, ఒక నెలరోజులలో భూసేకరణ నోటీసులు జారీ చేయబడతాయని ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. కాగా మెట్రో రైలు తొలివిడత కింద 69.2 కి.మీ నిర్మించిన ఎల్‌అండ్‌టీ సంస్థ వివిధ అభ్యంతరాల నేపథ్యంలో పాతబస్తీ మార్గాన్ని నిర్మించే విషయంలో చేతులెత్తేసింది. రాయదుర్గంతో పాటు పలు ప్రాంతాల్లో అక్కడక్కడా కలిపి సుమారు 2.7 కిలో మీటర్లు అదనంగా నిర్మించడంతో పాటు, నిలిచిపోయిన ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా మార్గాన్ని కూడా పూర్తిచేస్తే మెట్రో విస్తీర్ణం 74.7 కిలోమీటర్లకు అవుతుంది. సుమారు ఆరేడు సంవత్సరాలుగా ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5కి.మీ మార్గం నిలిచిపోయింది.

## మహంకాళి సహిత మహా కాళేశ్వరాలయంలో ఘనంగా బోనాలు



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ తదితరులు

నాచారం, జులై 16 ప్రభాతవార్త : నాచంలోని మహంకాళి సహిత మహాకాళేశ్వరాలయంలో బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, జిహెచ్‌ఎంసి స్థాయి సంఘం సభ్యురాలు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, బిఆర్‌ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి తెలంగాణ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు సామూహికంగా అమ్మవారికి బోనం, సాక సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ఈవో వెంకన్న, ప్రధాన అర్చకులు వేదాంతం నరసింహామూర్తి, బిఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.



వివేకానందనగర్‌లో అమ్మవారి దేవాలయంలో బోనం సమర్పించిన బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి



మహంకాళి ఆలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఆలయ కమిటి ప్రతినిధులు

## దేవాలయాల్లో మంత్రి పూజలు

**గోషామహల్..** బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం గోషామహల్ నియోజక వర్గం లోని పలు దేవాలయాల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌలి గూడలోని మహంకాళి దేవాలయంలో నిర్వాహకులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ గజమా లతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బేగంబజార్ కార్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్, రాకేష్ జైస్వాల్, బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్, బిఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పి. మమత సంతోష్‌గుప్త, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఆలపు రుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బోనాల ఉత్సవాల న్నారు. అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ బుర్రా చిట్టి ఆద్వర్యం లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా బోనాలు



పద్మానగర్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో బొంబాయ్ శ్రీనివాస్ తదితరులు

కుత్బుల్లాపూర్, జులై 16 ప్రభాతవార్త : నగర శివారు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో అమ్మవారికి ఫలహారాలతో కూడినబోనాలు, వాయిద్యాల మధ్య ఘనంగా సమర్పించారు. బొంబాయ్ శ్రీనివాస్ నేతృత్వంలో కుంటుంబసభ్యులు, కాలనీ వాసులు అమ్మవారికి బోనాలను సమర్పించి అమ్మవారి ఆశీర్వాదాలను పొందారు. పురవీధులగుండా బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి మొక్కులను సమర్పించారు.

## బోనాల్లో పాల్గొన్న కూన శ్రీశైలంగౌడ్



కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, చిత్రంలో కొట్టే రాజా సదానంద్, మల్లేశ్, శ్రీహరి, చిరంజీవి గుప్తా తదితరులు

కుత్బుల్లాపూర్, జులై 16 ప్రభాతవార్త : చింతల్ డివిజన్‌లో భారతీయ జనతాపార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ ఆద్వర్యంలో చింతల్ డివిజన్ భారతీయ జనతాపార్టీ నాయకులు కొట్టె సదానంద్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతల్ డివిజన్ శ్రీసాయికాలనీ నాయకులు మల్లేశ్, శ్రీహరి, చిరంజీవి గుప్తాలతోపాటుకాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర బిజెపి నాయకులు కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో తులతూగాలని అమ్మవారికి వేడుకున్నట్లు తెలిపారు.

## కామన్ సివిల్ కోడ్ అమలు దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుంది

సైఫాబాద్, జులై 16 ప్రభాతవార్త: అడుగడుగున జీవన వైరుధ్యంలో నివసిస్తూ భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న భారతవనిలో దేశ ప్రజల సంస్కృతికి, సంప్రదాయాలను గౌరవించకుండా కామన్ సివిల్ కోడ్ (యుసిసి) అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దేశ విచ్ఛిన్నానికి దారి తీసుస్తుందని భారతీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. వెంకటరాజేశ్వేర్‌రావు ఆరోపించారు. దేశ ప్రజలో చీలికలు తెచ్చేందుకే కోడ్ ప్రస్తావనను కేంద్రం తీసుకు వచ్చిందని దీనికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్య మించాలని దేశ ప్రజలకు, అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. కేంద్రంలో 9 సంవత్సరాలకుపైగా అధికారంలో ఉన్న బిజెపి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి పౌర సత్వం గురించి తెరలెపిందన్నారు.

## మలయాళం పుస్తకాల ఆవిష్కరణ సభ

చిక్కడపల్లి, జులై 16 ప్రభాతవార్త: లక్ష్మినాగేశ్వర్ రచించిన 'మధులత' ఆంగ్లం, మలయాళం పుస్తకాల ఆవిష్కరణ సభ ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కుల నిర్మూలన సంఘం అధ్యక్షుడు ఎండి. వహీద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి హాజరై పుస్తకాలను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ పుస్తక పరిచయాన్ని మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బి. సాంబశివరావు నిర్వహించగా విశిష్ట అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారగ్రహీత, కవి నిఖిలేశ్వర్, నారాయణ గురు ధర్మప్రచార సభ సమన్వయకర్త, (మలయాళం వెర్షన్) సత్యబాయి, హైదరాబాద్ బుక్ ట్రస్ట్ గీతా రామస్వామి, ఇంగ్లీష్ వెర్షన్, జీఆర్ఈ కోచ్ సిఎం. రాజన్, మైత్రి బుక్ పబ్లిషర్స్ లాల్ సలాం పాల్గొన్నారు.

# బోనమెత్తిన నగరం

**అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా, సుఖ శాంతులతో ఉండాలని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని వివిధ ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు.**







శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయంలో మంత్రిని సత్కరిస్తున్న ఈ ఓ వంగా అంబుజా, ఆలయ ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్‌లు, చిలకలగూడ కమ్మమైసమ్మ ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకుంటున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, బోనాల ఉత్సవాలలో పాల్గొన్న వారిని సన్మానిస్తున్న నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్, ఆనంద్‌కుమార్‌గౌడ్







అమ్మవారికి భోనం సమర్పించేందుకు కుటుంబ సమేతంగా వెళ్తున్న కార్పొరేటర్ గొంటి శంకర్ యాదవ్, మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీలో బోనాల పండుగ జరుపుకుంటున్న దృశ్యం, కంటోన్మెంట్‌లోని అమ్మవారి దేవాలయాల్లో పూజలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు







కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలలో కుటుంబ సమేతంగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, పికెట్ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

### అమ్మదయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : మంత్రి తలసాని

**బేగంపేట..** అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా, సుఖ శాంతులతో ఉండాలని, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం నగరంలోని వివిధ ఆలయాలను మంత్రి తలసాని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయాల్లో అందుతున్న సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. బేగంపేట శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయాన్ని సందర్శించిన మంత్రికి ఆలయ ఈ ఓ వంగా అంబుజా, ఆలయ ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అర్చకులు మంత్రి తలసానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోనికి తోడ్కొని వెళ్లారు. అనంతరం మంత్రి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట తలసాని స్కైలాబ్ యాదవ్, బాక్సర్ అశోక్, కార్పొరేటర్ మహే శ్వరి, చెక్కల కాంచనమాల ముదిరాజ్, సి. సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

### కట్టమైసమ్మ ఆలయంలో బోనాల వేడుకలు

**సికింద్రాబాద్..** డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదివారం బోనాల వేడుకలను పురస్కరించుకొని చిలకలగూడలోని చారిత్రాత్మకమైన కట్టమైసమ్మ, పోచమ్మ దేవాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ: సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్పొరేటర్‌లు సామలహేమ, కందిశైలజ, రాసూరి సునీత, బీర్ఎస్ యువనేతలు తీగుళ్ల కిషోర్ కుమార్ గౌడ్, కిరణ్‌కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, సాయికిరణ్ యాదవ్ పాల్గొన్నారు. అంతకు ముందు దేవాదా య శాఖ సహాయ కమిషనర్ కృష్ణ, ఆద్వర్యంలో ఆలయ అధికారులు పద్మారావుగౌడ్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ భక్తులతో ముచ్చటించారు. జలమండలి ఆధ్వర్యంలో తాగునీటి క్యాంపును, వైద్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ప్రారంభించారు.

### తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేవే బోనాల ఉత్సవాలు

**సికింద్రాబాద్..** తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్ కాలనీలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఉత్సవాలను పురస్కరిచుకొని అమ్మవారి కోసం ప్రత్యేకంగా మగ్గంపై నేసిన చీరను ధరించిన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్ గౌడ్, మంజులత, రవీందర్ సాగర్, మిట్టపల్లి బాబురావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్..** ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రజలను కోరారు. ఆదివారం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని బజార్‌ఘాట్ ఏడుగుళ్ల దేవాలయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, సంఘ సేవకులు అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారిని సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్‌శాలువ కప్పి సన్మానించారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం పురానాపూల్ స్వామి వివేక నంద నగర్ దేవాలయంలో అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి బోనాల ఉత్సవాలు కన్నుల పండువగా సాగింది. అమ్మవారికి బ్యాండ్ మేళాల మధ్య అమ్మవారి తొట్టెలను ఊరేగింపుగా తీసుకుని వెళ్లి బోనాలను సమర్పించారు. కాగా అఫ్జల్‌గంజ్ సమీపంలోని అశోక్‌బజార్‌లోని ఉజ్జిని మహంకాళి ఆలయంలో ఆదివారం అమ్మవారికి అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి బోనాలు, తొట్టెలను సమర్పించారు.

**బేగంబజార్..** తెలంగాణ ప్రాంత వాసులు, జానపద నృత్యాలు, జానపద గేయాలు ప్రాచీన సంప్రదాయాలతో హైటెక్ నగరంలో ఉన్న తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని ఏ మాత్రం మరిచి పోలేదని బోనాలలో నిరూపించుకున్నారు. ఆదివారం ఆయా దేవాలయాల వద్ద మైకులలో వినిపించే అమ్మవారి జానపద గీతాలతో సంబరాలను చూసేందుకుగాను భక్తులు ఎంతో ఆసక్తి చూపారు. బోనాలను నెత్తిన పెట్టుకుని శివసత్తులు, పోతరాజులు ఓం నమశివాయ అంటూ చేతిలోని కొరడాలను జులిపిస్తూ పరుగులు తీస్తూ భక్తులకు ఆశీర్వాదాలిచ్చారు. బాజా భంత్రీల మధ్య యువకుల కేరింతలు నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. దీంతో మైకులు హోరెత్తాయి. గౌలిగూడ మహంకాళి అమ్మవారి దేవాలయంలో బేగంబజార్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి ప్రతిపక్ష నేత గొంటి శంకర్‌యాదవ్ కుటుంబ సమేతంగా బ్యాండ్ మేళాల మధ్య అమ్మవారికి బోనంతో పాటు తొట్టెలను సమర్పించారు.

### చిత్రపురిలో బోనాల పండగ జరుపుకున్న సినీ కార్మికులు

**నార్సింగి..** మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఆదివారం బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్, కౌన్సిలర్ హైమాంజలిలు బోనాల వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. సినీ కార్మికులు, సీనియర్, జూనియర్ నటులు వందలాది మంది ఈ వేడుకల్లో పాల్గొని మైసమ్మా, మైసమ్మా పాటకు ఆడిపాడి నృత్యాలు చేశారు. అమ్మవారి భక్తిగీతాలపతో చిత్రపురి కాలనీ అంతా మారుమ్రోగింది. మణికొండ మున్సిపల్‌లో జరిగిన బోనాల వేడుకల్లో చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కన్నుల పండువగా ప్రారంభం అయిన కట్టమైసమ్మ బోనాలు
### అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**ధర్నాచౌక్..** లోయర్ ట్యాంక్‌బండ్ పై నున్న కట్ట మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఆదివారం తెల్లవారుఝామున అమ్మవారికి పంచామృత అభిషేకంతో ప్రారంభం అయిన వేడుకలు అర్ధరాత్రి నిషిపూజ, ద్వారబంధనంతో ముగిశాయి. బోనాల పండుగ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ, బీఆర్ఎస్ నేత, మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్, నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహా సైతం ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు గోల్కొండ గౌతంకుమార్, కార్యనిర్వాహణాధికారి సాంబశివరావు, ప్రధాన అర్చకులు సాత్వీక్‌శర్మ, రాజేష్‌శర్మ, బీజేపీ నేతలు వెంకటేష్, సలంద్రి శ్రీనివాసయాదవ్, బీఆర్ఎస్ నేతలు రాజశేఖర్‌గౌడ్, వల్లాల శ్యాం యాదవ్, రాకేష్‌కుమార్, కల్వగోపి, సిరిగిరి శ్యాం, రోహిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

**కంటోన్మెంట్..** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 1వ వార్డు నల్లపోచమ్మ దేవాలయం ఏడు గుడుల ఆలయం, అదే విధంగా 6,4,5 వార్డులలోని పలు అమ్మవారి దేవాలయాల్లో జరిగిన బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని వెంకట్‌రావ్, నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్, పెద్దాల నరసింహ్మా, దశరతరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలో ఉండాలి : శ్రీగణేష్

ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు బిఆర్ఎస్ నేత ఎన్. శ్రీగణేష్ తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్‌లోని మారేడ్‌పల్లి, పికెట్, బోయిన్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాల్లో జరిగిన బోనాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### బోనాల వేడుకల్లో పాల్గొన్న జంపన ప్రతాప్

**అడ్డగుట్ట..** బోనాల వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాల్లో జరిగిన బోనాల వేడుకల్లో కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మర్రి అమరేందర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### వైభవంగా నల్లపోచమ్మ - మహంకాళి అమ్మవార్ల బోనాలు.

**మెహిదీపట్నం..** ఆషాడమాస బోనాల ఉత్సవాలు కార్వాన్‌లో అత్యంత వైభవంగా కొనసాగాయి. భక్తులు స్థానిక అమ్మవార్లకు ప్రత్యేక పూజతో పాటు బోనాలు, తొట్టెలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చల్లంగచూడు తల్లి అంటూ వేడుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గత నెల 22న గోల్కొండ కోటలో ప్రారంభమైన బోనాల ఉత్సవాలు ఆషాడమాసం చివరి ఆదివారం అన్ని దేవాలయాల వద్ద బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. బస్తీలు, కాలనీలలోని దేవాలయాల వద్ద స్థానిక భక్తులు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ - మహంకాళి మైసమ్మ ఉమ్మడి దేవాలయాల బోనాలు ఉత్సవాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్దలతో జరిగాయి. ఈ వేడుకల్లో దేవాలయ చైర్మన్ ఠాకూర్ అమర్‌సింగ్, బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, జియాగూడ, గుడిమల్కాపూర్ డివిజన్‌ల మాజీ కార్పొరేటర్లు మిత్ర కృష్ణ, నాయకులు బండారి వెంకటేష్, బుగిడి అనూప్ కుమార్, సురేందర్‌సింగ్, సునీల్ యాదవ్, అంబటి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



కార్వాన్ దర్బార్ మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన హర్యానా గవర్నర్ బండారు



అంబారిపై ఊరేగుతున్న అమ్మవారి ఘటం



మారేడ్‌పల్లి మైసమ్మ బోనాల వేడుకల్లో చిందులు వేస్తున్న క్రిష్ణ యాదవ్

### అంబారిపై ఊరేగుతున్న అమ్మవారి ఘటం

**మెహిదీపట్నం..** కార్వాన్‌లో బోనాల ఉత్సవాలు అత్యంత వైభంగా కొనసాగాయి. భక్తులు బోనాలు, తొట్టెలను సమర్పించేందుకు దేవాలయాల వద్ద బారులుతీరారు. కార్వాన్ సబ్జిమండి, నట్రాజ్ నగర్‌లలోని నల్లపోచమ్మ - మహంకాళి దేవి అమ్మవార్ల 101వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని అమ్మవారల్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పట్టువస్త్రాలు సమర్పించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్యాట నందకిషోర్, ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్, కోశాధికారి కట్ట శ్రీనివాస్, అనందేశి విజయ్ కిశోర్, కట్ట రాజయ్య, గుడబోయిన శివరత్నం, జలగల వేణు, బుర్ర వేణుకుమార్, కట్ట శివరాజ్, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యాం సుందర్, గాండ్ల నీరంజన్‌బాబు కమిటీ సభ్యులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

### మారేడ్‌పల్లి మైసమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

ఆషాడమాసంను పురస్కరించుకొని మారేడ్‌పల్లి మైసమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మైసమ్మ దేవాలయం నిర్వాహకులు సి.క్రిష్ణ యాదవ్ (గొల్లకిట్టు యాదవ్, తిరుమల్ వంశీల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలు, పలహార బండి ఊరేగింపు వేడుకలకు వేలాది మంది భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం నిర్వహించిన ఆర్కె స్టాలో పాల్గొని ప్రముఖులకు కిట్టు యాదవ్ శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

### మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : కేంద్ర మాజీ మంత్రి సర్వే

మానసిక ప్రశాంతతకు దేవుళ్లనను పూజించాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో కంటోన్మెంట్ టిడిపి ఇన్‌ఛార్జి ముప్పిడి గోపాల్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బండారు దత్తాత్రేయను కలిసిన మహాలక్ష్మీరామన్‌గౌడ్

## దత్తాత్రేయకు బోనాలు శుభాకాంక్షలు తెలిపిన మహాలక్ష్మీ

హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త: బోనాలు పండుగను పురస్కరించుకుని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ డివిజన్‌లో పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్, నగర నాయకులు మహేష్, జాకి, జైస్వాల్, మల్లేష్, నర్సింగ్‌గౌడ్, బిందియా, సుజాత, పద్మజా, సాయి, చైతన్య, అభిషేక్ పాల్గొ న్నారు. రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**మధురానగర్‌లో..**



మధురానగర్‌లోని నాగమాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దేదీప్య విజయ్‌కుమార్

**యూసుఫ్‌గూడ..** మధురానగర్‌లోని నాగమాత ఆలయం వద్ద బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీకాంత్‌రెడ్డి, వంశీకిరణ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యవిజయ్ కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్నరమేష్, ఆలయం అర్చకులు పురాణం సతీష్‌శర్మ, మధురానగర్ కమిటి సభ్యులు ప్రసాద్, మాజీ కార్పొరేటర్ శ్యామ్‌రామ్ ముదిరాజ్, ఈశన్వర్, తదితరులు పాల్గొన్నారు.

**జిటియస్ దేవాలయంలో..**



జిటియస్ దేవాలయం వద్ద అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న దేవాలయం చైర్మన్ చిన్నరమేష్

**యూసుఫ్‌గూడ..** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేవిధంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం అభినందనీయమని జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్నరమేష్ అన్నారు. ఆదివారం అమ్మవారి బోనాలు సందర్భంగా జిటియస్ దేవాలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని పురవీధులల్లో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్నరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్, కేశవ్‌నగర్‌లో బోనాల వేడుకలు



బోడుప్పల్, కేశవ్‌నగర్‌లో అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళుతున్న మహిళలు

హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల వేడుకలు ఆదివారం బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కేశవ్‌నగర్‌లో వైభవంగా జరిగాయి. దీంతో కేశవ్‌నగర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆషాడమాసం చివరి ఆదివారం సాయిమారుతీనగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం కేశవ్‌నగర్‌లోని భక్తులు బృంధావన్‌కాలనీలోని పోచమ్మ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్



**చిక్కడపల్లి..** బోనాలు ఉత్సవాలను పురస్కరించుకుని గాంధీనగర్ డివిజన్‌లోని వివిధ అమ్మవారి మండపాలను స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని కార్పొరేటర్ పావనీ వినయకుమార్ వ్యాఖ్యానించారు.

# రక్తదానంతో ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చు: ఎమ్మెల్యే గాంధీ

**ఖాజాగూడలో నారెడ్కో రక్తదాన శిబిరంలో భారీ ఎత్తున పాల్గొన్న స్థానికులు**



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ, మురళీమోహన్ తదితరులు

గచ్చిబౌలి, జూలై 16 ప్రభాతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని తెలంగాణ ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నారెడ్కో తెలంగాణ ఆధ్వర్యం లో ఆదివారం ఖాజాగూడలోని గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్స్ ఆవరణలో గ్రీన్‌గ్రేస్ మ్యాక్ సొసైటీ సహకారంతో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి భారీ ఎత్తున హాజరైన గ్రీన్‌గ్రేస్ అపార్టుమెంటు వాసులు, స్థానికులు భారీ ఎత్తున హాజరై రక్తదానం చేశారు. అంతకుముందు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు సునీల్ చంద్రరెడ్డిలు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రక్తదానం చేయడం ఖర్చు లేని సమాజ సేవ అని, ఓ వ్యక్తి ఇచ్చిన రక్తం ఆపదలో ఉన్న ముగ్గురి ప్రాణాలను కాపడుతుందన్నారు. గేటెడ్ కమ్యూనిటీల ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు సునీల్‌చంద్రరెడ్డి మాట్లాడుతూ నారెడ్కో తెలంగాణ ఆధ్వర్యంలో ఖాజాగూడ గ్రీన్‌గ్రేస్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన వచ్చిందని, రెడ్‌హిల్స్‌లోని నీలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ భాగస్వామ్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు, నిర్మాత మురళీమోహన్, నారెడ్కో సెక్రెటరీ జనరల్ విజయసాయి మేకల, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, ఎక్జిక్యూటీవ్ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, గ్రీన్‌గ్రేస్ అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, సెక్రెటరీ జనరల్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ నిద్రతో సమస్యల పరిష్కారం

**మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ క్రిషాంక్**



శీలంక బస్తీ రసూల్‌పురా లో 17వ బస్తీ నిద్ర కార్యక్రమంలో పాల్గొని స్థానికులతో మాట్లాడుతున్న మన్నె క్రిషాంక్

బేగంపేట జులై 16,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గంలో యువ నాయకుడు తెలంగాణా రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మన్నె క్రిషాంక్ వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గం అంతా కలియ దిరుగుతున్నారు. ఇప్పటికే ఆయన బస్తీ నిద్ర పేరుతో అన్ని వార్డు ల లోని బస్తీల్లో బస్తీ నిద్ర చేసి ఆయా బస్తీల్లో సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటిలో అత్యవసరం గా పరిష్కరించాల్సిన వాటిని కొన్ని గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. స్థానికులు గతంలో రసూల్ పురా అన్నానగర్ జంక్షన్ లో బస్తీ వాసులు తమ ఆటోలు,కార్లను పార్కింగ్ చేసుకునే వారు అయితే అక్కడ పార్కింగ్ చేస్తున్న వాహనాలకు ట్రాఫిక్ పోలీసులు ఛలాన్లు విధిస్తుండటంతో వారు తమ సంపాదన అంతా ఛలాన్లు కట్టేందుకు సరిపోతుందని, ఇక ఎలా బతకాలని,తామంతా ఆటో,కార్లు డ్రైవర్లుగా పని చేసుకుని పొట్ట పోషించుకుంటామన్నారు.తాము ఉండేది ఇరుకు గల్లీల్లో కావడంతో అన్నానగర్ చౌరస్తాలో తమ వాహనాలను పార్కింగ్ చేసుకుని వెళుతుంటామన్నారు. ట్రాఫిక్ అధికారులు మాత్రం తమ వాహనాలకు ఛలాన్లు విధించడం తో తమ సంపాదనంతా దానికి సరిపోతుందని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని,ఈ విషయంలో తమకు న్యాయం చేయాలంటూ బస్తీ వాసులు మన్నె క్రిషాంక్ ను కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో నసీర్, వహా, సజ్జద్, తాజ్, నయీం. ఫహీం, యూనస్, సమీర్,అస్లాం,మోనీ, రఘు,సాయి పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు





కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళ్లుతున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావును సన్మానిస్తున్న అంబర్‌పేట మహంకాళి ఆలయం నిర్వాహకులు





అంబర్‌పేట మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అంబర్‌పేట బోనాల వేడుకల్లో పాల్గొని మీడియాతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, చిత్రంలో బిఆర్ఎస్ నేతలు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, తొలుపునూరి కృష్ణగౌడ్ తదితరులు

హైదరాబాద్,జులై 16 ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల వేడుకలు ఆది వారం అంబర్‌పేటలో వైభవంగా జరిగాయి.బోనాల జాతర తో అంబర్‌పేట నియోజకవర్గం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆషాడమాసం చివరి ఆదివారం అంబర్‌పేట మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవం కన్నులపండువగా జరిగాయి.తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తారు. నియోజకవర్గం పరిధిలోని పలు అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే మహిళలు అమ్మవారికి బోనం సమర్పించుకున్నారు. అంబర్‌పేట మహంకాళి అమ్మవారికి మాజీ ఎంపి వి.హనుమంతరావు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్ తదితరులు ఉన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తన కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించుకున్నారు.

**రాష్ట్ర ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి : టీపిసిసి సభ్యులు డా. స్వతంశ్రీరంగం**

**కెపిహెచ్‌బి కాలనీ..** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు పండుగ నిలుస్తోందని టీపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో అషాడమాస బోనాల జాతర సందర్భంగా బాలానగర్, ఫతేనగర్, కూకట్‌పల్లి, మూసాపేట్, అల్లాపూర్, బేగంపేట్, ఓల్డ్ బోయిన్‌పల్లి, బాలాజీనగర్ డివిజన్‌లలో పలు దేవాలయాలను టీపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యంశ్రీరంగం అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పుష్పా రెడ్డి, సూరజ్‌తివారి, మధుగౌడ్, రమేష్ ముదిరాజ్, కృష్ణరాజ్‌పుత్, జాన్, రమాదేవి, కృష్ణవేణి, రాధా, తూము వేణు, నరసింహా యాదవ్, రాము, ముకేందర్, నయీమ్, మధుమోహన్, ప్రభాకర్, మహేందర్, హేమంత్, శేఖర్ పాల్గొన్నారు.

# మంత్రి తలసానిని బోనాలు శుభాకాంక్షలు తెలిపిన ఎడ్ల



మంత్రి తలసానిని సత్కరిస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, జులై 16 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి బోనాలు పండువను పురస్కరించుకుని ఆదివారం అంబర్‌పేట, నల్లకుంట, గోల్నాక, కాచిగూడ, బాగ్ అంబర్‌పేట డివిజన్ల లోని శ్రీమహంకాళీ అమ్మవారు, బంగారు మైసమ్మ, నల్లపోచమ్మ, ముత్యాలమ్మ, రేణుకాఎల్లమ్మ అమ్మవారి మందిరాలను సందర్శించారు. అమ్మవార్లకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి బోనాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పోరేటర్ పులి జగన్, యువనాయకులు గానేష్‌గౌడ్, రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి, ఉద్యమ నాయకులు జీవన్‌గౌడ్, కోట్ల రాము, ఎం.జనార్ధన్, జె.డి.రాహుల్, దిలీప్‌కుమార్‌నేత, బాబా గౌస్‌పాషా, ప్రణీతరెడ్డి, శంకర్‌గంగపుత్ర, భూషణ్, ప్రకాష్‌రెడ్డి, రత్నాకర్, సాయిపూర్ణ, మహేష్‌గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : మర్రి ఆదిత్యారెడ్డి



బేగంపేట జులై 16,ప్రభాతవార్త : ఆషాడ బోనాల జాతర సందర్భంగా బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలోని పోచమ్మ ఆలయంలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మర్రి ఆదిత్యారెడ్డి ఆదివారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మర్రి ఆదిత్యారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడ్డు, శివకుమార్, విట్టల్, లక్ష్మణ్, రఘు,అశోక్ పాల్గొన్నారు.

# గండిపేట్ మండలంలో కన్నుల పండువగా "బోనాల" ఉత్సవాలు

**బండ్లగూడ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, జూలై 16 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలో తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబాలైన "బోనాల" ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బండ్లగూడ, గంధంగూడ, హైదర్షాకోట్, పీరంచెరువు, కిస్మత్‌పూర్, హిమాయత్ సాగర్ గ్రామాలలోని అమ్మవారి దేవాలయాలు అందంగా ముస్తాబు చేసి భక్తి, శ్రద్దల మధ్య బోనాలు సమర్పించుకున్నారు. మహిళలు తలంటు స్నానాలు చేసి, కొత్త బట్టలు ధరించి మట్టి కుండ, వేపాకులు, పసుపు, కుంకుమలతో అందంగా ముస్తాబు చేసిన బోనాలు తలపై పెట్టుకొని అమ్మారావే గుమ్మాడి... మాయమ్మా రావే గుమ్మాడి... మైసమ్మ రావే గుమ్మాడి.... అంటూ డప్పుల దర్వుకు అనుగుణంగా శివసత్తులు, పోతురాజులు అడుగులు వేస్తూ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బండ్లగూడలో జరిగిన బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని మేయర్ మహేందర్‌గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. హైదర్షాకోట్‌లోని గాలిపోచమ్మ, నల్లపోచమ్మ, దర్బార్ మైసమ్మ ఆలయాలన్నీ బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తులతో కిటకిటలాడాయి. డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, పుర ప్రముఖులు కడాని జనార్ధన్‌రెడ్డి, నర్సిహ్మారెడ్డి, యాదిరెడ్డి, రాంబాబుగౌడ్, కుమార్ యాదవ్, చంద్రప్రకాశ్ గౌడ్, అర్జున్ యాదవ్ తదితరులువందలాది మంది భక్తజనులు బోనాల ఉత్సవాలలో పాల్గొని తరించారు. అలాగే బండ్లగూడలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పోరేటర్‌లు తలారి చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, లతా ప్రేమ్‌గౌడ్, సాగర్‌గౌడ్ తదితరులు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. నార్సింగి మున్సిపల్ పరిధిలో చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, విజయ్‌బాబు, దుర్గేష్ యాదవ్, సునీత గణేష్, పత్తి శ్రీకాంత్, ఉషారాణి, అరుణజ్యోతి, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రవీణ్ యాదవ్, పొన్న రమేష్ తదితరులు బోనాల వేడుకల్లో అమ్మవార్లకు పాల్గొని మొక్కులు చెల్లించారు.



బోనాలతో బయలుదేరిన ఇందిరానగర్‌కాలనీ మహిళలు

## అమ్మవారి తొట్టెలకు స్వాగతం

**బేగంబజార్ :** ఆషాడమాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ ఆద్వర్యంలో నిర్వహించిన అమ్మవారి తొట్టెలకు స్వాగతం పలికారు.ఈసందర్బంగా మజ్లీస్ కార్యకర్తలు భీమనపల్లి ప్రభాకర్,అదిముల్ల మోహన్‌లు భారీ గజమాలతో సున్నం రాజ్‌మోహన్‌ను సన్మానించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బోనాల ఉత్సవాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నులపండువగా బోనాల పండుగ



అలంకరణలో భౌరంపేట పోచమ్మతల్లి

దుండిగల్, జులై 16 ప్రభాతవార్త : ఆషాడమాసం బోనాల పండుగను దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీవాసులు కన్నులపండువగా జరుపుకున్నారు. డప్పుచప్పులు, పోతరాజుల విన్యాసాల నడుమ ఆడపడుచులు బోనాలతో అమ్మవారి ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవార్లను దర్శించుకొని ఒడి బియ్యం పోసి బోనాలను సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఆయా వార్డుల ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. అంతకుముందు ఆయా ఆలయకమిటి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

# విజయవంతమైన జాతీయ సదస్సు గాంధర్వం-సాధనతా సాధ్యం



పత్రసమర్పకులను సత్కరిస్తున్న అరుణబిక్షు, విజయమోహన్, విజయకుమార్, వసుంధర తదితర అతిథులు

రవీంద్రభారతి, జూలై 16 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నవ్యనాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో నిన్న ఈరోజు గాంధర్వం-సాధనతా సాధ్యం పేరిట రెండురోజులపాటు జరిగిన జాతీయ సదస్సు ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రఖ్యాత సంగీత గురువు వి.ఆనందమోహన్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. అరుణబిక్షులు; ఆత్మీయ అతిథులు వసుంధర, ఆచార్య ఫణీంద్ర తదితరులతో కలిసి రెండురోజుల జాతీయ సదస్సులో తమ ప్రసంగ పత్రాలను సమర్పించిన నృత్య, సంగీత కళాకారులను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేసి డా, అరుణబిక్షు మాట్లాడుతూ దేశంలో వివిధ విశ్వవిద్యాలయాల నుండి 50మందికిపైగా ప్రముఖ గురువులు, కళాకారులు ఈ జాతీయ సదస్సులో పాల్గొనడం హర్షదాయకమన్నారు.

# బోనాల జాతర ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అమ్మవారి చిత్రపటాన్ని బహకరిస్తున్న గొల్లకిడికి శ్రీ నల్ల పోచమ్మ మందిరం ప్రతినిధి బొంగు వినోభాగౌడ్

**చార్మినార్..** బోనాల జాతర ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పాతబస్తీ పురానాపూల్ గొల్లకిడికి శ్రీ పోచమ్మ దేవాలయంలో జరిగిన బోనాల జాతర ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. మందిరం కమిటి ప్రతినిధి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బొంగు వినోభాగౌడ్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించి అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు.

## కాచిగూడ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన కస్తూరి శ్రీనివాస్



ధర్నాచౌక్, జూలై 16, ప్రభాతవార్త: కాచిగూడ ఏసీపీగా కస్తూరి శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇంటలిజెన్స్‌లో ఏసీపీగా పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై కాచిగూడ డివిజన్‌కు వచ్చారు. ఇప్పటివరకు కాచిగూడ ఏసీపీగా పనిచేసిన ఆకుల శ్రీనివాస్ హెచ్ఆర్‌సీకి బదిలీ అయ్యారు. ఏసీపీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ కాచిగూడ, అంబర్‌పేట్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామ లక్ష్మణరాజు, ఎస్ఐలు వీరమల్లయ్య, నరేష్, సురేష్‌లు ఏసీపీకి స్వాగత అభినందనలు తెలిపారు.

## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న గజ్జల యోగానంద్



**కెపిహెచ్‌బి కాలనీ..** బోనాల పండగ సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 35 ఆలయాలలో ప్రజలతో కలిసి శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సుల ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థించడం జరిగిందని ఆయన తెలియజేశారు.



దూల్‌పేట్‌లో మహంకాళి అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న గడ్డం గంగాధర్ ఫౌండేషన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ నిర్వాహకులు శ్రీనివాస్ యాదవ్ శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి అద్దం పట్టే విధంగా తెలంగాణ ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

# వైభవంగా పాతబస్తీ బోనాల ఉత్సవాలు



బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొన్న హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పుస్తె శ్రీకాంత్



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బంగారు మైసమ్మ దేవాలయం కమిటి ప్రధాన కార్యదర్శి మధు సూధన్ యాదవ్,శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ

**యాకుత్‌పుర..** పాతబస్తీ మీరాలంమండి శ్రీ మహంకాళ్వేర మందిరంలో ఆదివారం జరిగిన బోనాలు ఉత్సవాలలో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.మందిరం కమిటి అధ్యక్షులు గాజుల అంజయ్య హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,పుస్తె శ్రీకాంత్‌ను శాలువ కప్పి సన్మానిం చారు.

**మైలార్‌దేవ్‌పల్లి..** హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్, మీర్ చౌక్, ఫలక్‌నుమా డివిజన్ల పరిధులలో ఆదివారం ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.లక్షలాది మంది భక్తులు శ్రీ మహంకాళీ అమ్మవార్లను దర్శించుకోవటానికి తరలి రావటంతో మందిరాలలో విపరీతమైన రద్దీ ఏర్పడింది.ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో మందిరాలకు వచ్చి అమ్మ వారికి బోనాలు సమర్పించారు.హైదరాబాద్ పాత బస్తీలోని ఏ ప్రాంతంలో చూసిన బోనాల జాతర ఉత్సవాలు కనిపించాయి. పాతబస్తీలోని అన్ని దేవాలయాలు వద్ద దక్షిణ మండలం పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం,శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ మందిరం,చేలా శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంతో పాటు పలు దేవాలయాలలో హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ,రాజ్యసభ సభ్యులు డాక్టర్. కె.లక్ష్మణ్,రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,ఇంద్రకరణ్ రెడ్డి,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ,ఎమ్మెల్యే దానం నాగేందర్,రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్,మాజీమంత్రి బిజెపి నాయకులు మర్రి శశిదర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం కమిటి ప్రతినిధులు మధు సూదన్ యాదవ్,హంసరాజ్‌లు పూజలు నిర్వహిం చారు. దూద్‌బౌలిలోని శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, కార్పొరేటర్లు ఆకుల శ్రీ వాణి,దీపిక ఓం ప్రకాష్, సున్నం రాజ్‌మోహన్,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్,మందిరం కమిటి చైర్మన్ ఆనంద్ గుప్తాలు పూజలు జరిపారు.గొల్లకిడికి మైసమ్మ దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.మందిరం కమిటి ప్రతినిధి బొంగు వినోభా గౌడ్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు..దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య పర్యవేక్షణలో పాతబస్తీలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**IN THE COURT OF XXVII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD**
**I.A.No. 310 OF 2023**
**IN**
**O.S.No. 39 OF 2021**

Between :
Smt.G.Pentamma Yadav & 7 others
**...Petitioners / Defendants**
**AND**
Gaddam Papiah Yadav & others
**...Respondents/Defendants & amp; Prop. Defendants**

To
Sri. Karthik Jain Singhvi, S/o Sri. Gautamchand Jain Singhvi, Aged: 39 years, Occ: Business, R/o H.No.1-288/32/9/3, Domalguda, Opp. NTR Stadium Bus Stop, Himayatnagar, Hyderabad – 500 029.
**...Respondent No.18**

Whereas the above named Petitioners / Plaintiffs have made an Application under order VI RULE 17 OF CPC R/W RULE 28 OF CRP to the Court to direct the Respondent No.1/Plaintiff to make consequential amendment to plaint schedule property thereby add the item Nos.20 to 27 to petition schedule property in O.S.No.39 of 2021. You are hereby wanted to appear in the Court in Person or by a pleader duly instructed on the **25 TH DAY OF JULY, 2023** AT 10-30 'O' CLOCK in the forenoon to Show Cause of against the Application, failing which the said Application will be heard and determined exparte. Given under Order of the Court on the 13 th day of July, 2023.

By Order of the Court
**P.LAKSHMAN**
**&TV ARVIND**
ADVOCATES
H.No. 6-1-12, Balanagar, HYD – 42
**Mobile: 80084 36933, 9030842900**

**IN THE COURT OF XXVII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD**
**I.A.No. 1505 OF 2022**
**IN**
**O.S.No. 39 OF 2021**

Between:
Smt.G.Pentamma Yadav & 7 others
**...Petitioners / Defendants**
**AND**
Gaddam Papiah Yadav & others
**...Respondents /Defendants & Prop. Defendants**

To
Sri.Karthik Jain Singhvi, S/o Sri.Gautam Chand Jain Singhvi, Aged: 39 years, Occ: Business, R/o H.No.1-288/32/9/3, Domalguda, Opp. NTR Stadium Bus Stop, Himayatnagar, Hyderabad - 500 029
**...Respondent No.18**

Whereas the above named Petitioners / Plaintiffs have made an Application under order I Rule 10 of CPC to the Court to direct the Respondent / Plaintiff to implead the Respondents Nos.13 to 23 as party Defendants No.13 to 23 in the main suit O.S.No.39 of 2021. You are hereby wanted to appear in the Court in Person or by a pleader duly instructed on the **25 TH DAY OF JULY, 2023** at 10-30 'O' Clock in the forenoon to Show Cause of against the Application, failing which the said Application will be heard and determined exparte. Given under Order of the Court on the 13 th day of July, 2023.

By Order of the Court
**P.LAKSHMAN**
**&TV ARVIND**
ADVOCATES
H.No. 6-1-12, Balanagar, HYD – 42
**Mobile: 80084 36933, 9030842900**

**GENERAL NOTICE FOR LOST OF DOCUMENT**

This General Public are hereby informed that My Client, **MR. GANDURI JOSEPH S/O. LATE. GANDURI PRAKASA RAO,** aged about 84 years, Occupation: PENSIONER, Resident of H.No.18-75/1, PLOT NO 8, ROAD NO-7, HANUMANPET, MALKAJGIRI, have lost Original Registered Partition Deed bearing No 5145 of 2007 dated 16-03-2007, in the Office of the Registrar, GUNTUR. Pertaining to Immovable Property Residential Door No 6-15-14, admeasuring 55 Sq Yards, or 45.99 Sq.Mtrs., (out of 165 Sq. Yds.,) Plinth Area Ground Floor 427 Sq Feet RCC and 320 Sq Feet in First Floor RCC, T.S. NO 44, Municipal Assessment No. 1021040454, Situated at ARUNDELPET, REVENUE WARD-15, 2 ADDA ROAD, BLOCK-2, within the limits of Guntur Municipal Corporation, Guntur District, Andhra Pradesh, And Have Lodged a Complaint before the Police Station Ghandhi Nagar, Hyderabad Commissionerate. Any Person who may be in Possession of Such Document, Kindly return to the Address.

**MR. G NARSING RAO,**
Advocate,
H No 12-1-1284/1/1 ,
Shanthi Nagar North Lalaguda
Secunderabad-50017
**Ph No 9246184025**

**IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VI ADDL. METROPOLITAN MAGISTRATE, AT L.B.NAGAR**
**O.S.No. 1749 of 2022**

BETWEEN:
Gone Bharath Reddy
**...PLAINTIFFS**
**AND**
Gone Veena Reddy & another
**...DEFENDANTS**

**NOTICE**

To
D2. Smt.Pandula Jyothi, W/o. Pandula Ravi, R/o.1-2-47, Street No.3, Kakatiyanagar, Habsi guda, Hyderabad.

Take notice that the above named Plaintiff filed the above OS case filed for declaration declaring the plaintiff as the owner of Flat No.202, admeasuring 545 Sft, II Floor, Prime Apartments, St.No.8, Habsiguda, Hyderabad, Medchal District, which is posted to 3.8.2023 for your appearance. Therefore you are hereby advised to appear before the above said Hon'ble Court on 3.8.2023 at 10.30 AM either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

**(By Order of the Court)**
N.BOJJIAH,
Advocate,
H.No.3-188/1,
Nandi HillsMeerpet,
Hyderabad - 097,
**Ph.No.9440484059**

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తున్నా: మంత్రి సబితారెడ్డి



అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జూలై 16 ప్రభాతవార్త:** మహేశ్వరంనియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్నామని మంత్రి పట్లోళ్ళ సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.4.26 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు అదే విధంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.1.8 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆయా కార్పొరేషన్లలోని డివిజన్లలో సిసి, బిటిరోడ్లు, వాటర్ పైప్‌లైన్లు, సీవరేజ్ వాటర్ లైన్ల ఏర్పాటుకు శంకుస్థాపనలు అదే విధంగా పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన వీధి దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ఆదరణను మరువమని తెలిపారు. సిఎం కెసిఆర్, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో నియోజకవర్గంలోని కార్పొరేషన్లను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్నామని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయిస్తున్నామని ఆమె వివరించారు. ఇటీవల సిఎం అదనంగా రూ.50 కోట్లను విడుదల చేశారనీ వాటితో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఆమె వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్లు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, రెండు కార్పొరేషన్ల కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**మీర్‌పేట్ కార్పొరేషన్‌కు రూ.2.40 కోట్లు మంజూరు**

నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు తాజాగా రూ.2.40 కోట్లు మంజూరు అయ్యాయని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కార్పొరేషన్‌లోని పెద్ద చెరువు వద్ద లైటింగ్ ఏర్పాటు కోసం రూ.1.25 కోట్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద లైటింగ్ కోసం రూ.1.15 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇటీవల నియోజకవర్గంలోని 2 కార్పొరేషన్లు, 2 మున్సిపాలిటీలకు రూ.1.50 కోట్లు మంజూరు అయిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న సిఎంకు సబితా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రామంతాపూర్‌లో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి, శ్రీధర్‌రెడ్డి తదితరులు



బోనాలు సమర్పిస్తున్న కార్పొరేటర్లు గీత ప్రవీణ్, చేతన హరీష్ తదితరులు

**ఉప్పల్, జూలై 16 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో బోనాల ఉత్సవాలు గత మూడేళ్లుగా నిరాడంబరంగా చేస్తుకున్న భక్తులు ఈ ఏడాది భారీ ఎత్తున బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పోతరాజుల నృత్యాలు, డప్పుల హోరు, నెత్తిన బోనాలతో మహిళలు సందడి చేశారు. ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్ టివి స్టూడియోవద్ద ఉన్న నల్లపోచమ్మ ఆలయం, గోఖులేనగర్‌లోని శ్రీ మహాకాళి అలయం, నెహ్రూనగర్‌లోని బద్ది పోచమ్మ, ఊరపోచమ్మ ఆలయం, బంగారు మైసమ్మ, రక్త మైసమ్మ, బాలకృష్ణనగర్ లోని కనకదుర్గ తదితర ఆలయాలను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు.

అదే విధంగా శ్రీ మాతా మహకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామంతాపూర్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఆలయ కమిటి చైర్మన్ బండారు వెంకట్రావ్ ఆధ్వర్యంలో, బద్దిపోచమ్మ ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, వెంకటేశ్వరెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, బిఆర్‌ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు తదితరులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి నేతలు వారిని ఘనంగా సత్కరించారు. అదే విధంగా రామంతాపూర్ పోచమ్మఆలయంలో కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, కాలేరు జైనవీన్, సల్ల ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్, తౌఫిక్ తదితరులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం పలహార బండ్లు, పోతరాజుల ఊరేగింపు, భవిష్యవాణి ఉంటుందని ఉత్సవ కమిటి నేతలు తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌రాజ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రామంతాపూర్ ఊర పోచమ్మ ఆలయంలో స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ కక్కిరేణిహరీష్ తదితరులు పాల్గొన్నారు.

**హబ్సిగూడలో..** హబ్సిగూడ శ్రీ మహంకాళి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్.భాగ్యలక్ష్మి, ఆలయ కమిటి చైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు లక్ష్మినారాయణ, కంచి మనోహర్, పూర్ణచందర్, సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రవీందర్‌రెడ్డి, రంగు ప్రసాద్, శ్రవణ్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

**శ్రీ మహకాళి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో..** రామంతాపూర్ శ్రీ మహకాళి బోనాల ఉత్సవకమిటి సలహాదారులు సుర్వి బీష్మగౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, డి.శ్రీనివాస్, ముత్యాల లింగమయ్య, బండారి బిక్షపతి, బొడ్డుపల్లి పెద్ద రాజయ్య, ముత్యాల నరసింహా ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి.

# నిర్వాహకులకు బోనాల చెక్కుల పంపిణి

**సరూర్‌నగర్, జూలై 16 ప్రభాతవార్త:** బోనాల పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని అమ్మవారి దేవాలయాలకు ప్రభుత్వం తరపున మంజూరైన చెక్కులను ఆదివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పంపిణీ చేశారు. జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చెక్కులను బోనాల ఉత్సవ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అమ్మవారి దేవాలయాల కమిటీల వారు పాల్గొన్నారు.

# పండుగలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



మంత్రి సబితాఇంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న దేవాలయం నిర్వాహకులు



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న రామ్మోహన్‌గౌడ్, విఠల్‌రెడ్డి తదితరులు



కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీనగర్‌కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, జులై 16 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల జాతర కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీవాసులు దుర్గఎల్లమ్మ మాతకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల జాతర సందర్భంగా కాలనీలో పండుగ వాతావరణ నెలకొంది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాయుకుమార్, ప్రధానకార్యదర్శి మందుల శ్రీధర్‌రాజు, మహేష్‌యాదవ్, చక్రాల వెంకటేష్‌నేత, నాయకులు పున్న గణేష్, వెంకట గాంధీ, గట్ల రవీంద్ర, బండి మధు, ఎన్‌ఎస్‌యుశివ, కటక సుభాష్, భాస్కర్, ఆనంద్, రాయబండి హనుమంతరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లామైసమ్మకు మంత్రి పట్టు వస్త్రాల సమర్పణ...** ఆర్‌కేపురం డివిజన్ ఖిల్లామైసమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రతినిధులు ఆమెను సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు కురిసి తెలంగాణ పాడి పంటలతో కళకళ లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్‌గుప్తా, బిఆర్‌ఎస్ శ్రీధర్, అరవింద్‌శర్మ, పెండ్యాల నగేష్, పటేల్ సునీతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆలయాలను సందర్శించిన రామ్మోహన్‌గౌడ్...** అషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా ఎల్బీనగర్ బిఆర్‌ఎస్ పార్టీ ఇన్చార్జి ముద్దగోని రామ్మోహన్ గౌడ్, చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు కాలనీలలో దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, సామ రమణారెడ్డి, నాయకులు రమణారెడ్డి, ఎస్‌కే జాఫర్, వెంకటేష్‌యాదవ్, పవన్, వీరన్నయాదవ్ పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయాల్లో నేతల పూజలు



అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూలై 16 ప్రభాతవార్త :** బోనాల పండుగ సందర్భంగా ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురం డివిజన్‌లోని కాలనీవాసుల ఆహ్వానం మేరకు బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, లగ్గోని శ్రీధర్‌గౌడ్, ఆనంద్ రాజ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**బి.యన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలో...** బోనాల పండుగ సందర్భంగా బి.యన్.రెడ్డినగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలలో డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బి.యన్.రెడ్డినగర్ ఫేస్-1లో ఘనంగా అమ్మవారి పలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత



అక్రమంగా విక్రయిస్తున్న మద్యం విక్రేతలను అరెస్ట్ చేసిన ఉప్పల్ పోలీసులు

**ఉప్పల్, జూలై 16 ప్రభాతవార్త :** బోనాల ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్, చిలుకానగర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఆరుగురిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సిఐ ఆర్.గోవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ చిలుకానగర్‌కు చెందిన బీసు యాకయ్య, అదే ప్రాంతానికి చెందిన పాశికంటి వినోద్‌కుమార్, బీరి అంజయ్య, శాంతి నగర్‌కు చెందిన జంగం, లక్ష్మినారాయణకాలనీకి చెందిన బండారి అంజయ్య, అజ్మత్‌నగర్‌కు చెందిన చిన్న మల్లేష్‌లను పట్టుకున్నట్లు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా నిషేదాజ్ఞలను ఉల్లఘించి ఇళ్ల వద్ద మద్యం విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరి వద్దనుంచి 90 ఎంఎల్ ఉన్న 649 బాటిల్స్, 180 ఎంఎల్ ఉన్న 715 బాటిళ్లు, 360 ఎంఎల్ ఉన్న ఒక బాటిల్, 750 ఎంఎల్ ఉన్న 12 సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం వివిధ బ్రాండ్‌లకు చెందిన 1377 సీసాలు స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మల్కాజిగిరి పరిధిలో ఘనంగా బోనాలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి, అధికారులు, నాయకులు

**మల్కాజిగిరి, జూలై 16 ప్రభాతవార్త :** అషాఢ మాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి మహంకాళి దేవాలయం, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పివిఎన్ కాలనీలో పోచమ్మ దేవాలయం, అనంద్‌బాగ్ బంధర్ పోచమ్మ దేవాలయలను సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీతరామూయాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బద్ధమ్ పరశురాంరెడ్డి, సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, రామూయాదవ్, సంతోష్ రాందాస్, మోహన్‌రెడ్డి, పద్మారావు, ఓంరాజ్ పాల్గొన్నారు.

## నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌డిఎఫ్‌సి ఎటిఎంలో విచిత్ర సంఘటన

నాచారం, జూలై 16 ప్రభాతవార్త : నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని హెచ్‌డిఎఫ్‌సి ఎటిఎంలో ఆదివారం విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. హెచ్‌డిఎఫ్‌సి ఎటిఎంలో రూ.వెయ్యి విత్‌డ్రా చేస్తే రూ.200 మాత్రమే వచ్చాయి. మరో వినియోగదారుడు రూ.8వేలు నగదు విత్‌డ్రా చేయగా అతనికి కూడా రూ.600 మాత్రమే వచ్చాయి. దీంతో విస్మయానికి గురైన వినియోగదారులు ఎటిఎం టెక్నిషియన్‌ను అడిగితే దురుసుగా ప్రవర్తించాడని స్థానికులు ఆరోపించారు. చాలా మందికి ఇదే సమస్య ఎదురైందని, బ్యాంక్ అధికారులు స్పందించి సరిచేయాలని సూచించారు. డబ్బులు విషయంలో తేడా రావడంతో తాత్కాలికంగా ఎటిఎంను పోలీసులు మూసి వేయించారు.

# మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లలో ఘనంగా బోనాలు



బందోబస్తును పరిశీలించిన డిసిపి సాయిశ్రీ



బోనాల ఉత్సవాలకు హాజరైన అందెల శ్రీరాములు

**సరూర్‌నగర్, జూలై 16 ప్రభాతవార్త:** మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం హైదరాబాద్ పాతబస్తీ మహంకాళి బోనాల జాతర జరిగిన రోజే జిల్లెలగూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్ తదితర గ్రామాల్లో బోనాల పండుగను జరపడం ఆచారంగా వస్తున్నది. ఈ క్రమంలో గ్రామస్తులు, కాలనీల ప్రజలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు.

**డిసిసి అధ్యక్షుడి పూజలు...** బోనాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి జిల్లెలగూడ రాఘవేంద్రనగర్, మీర్‌పేట్ నందిహిల్స్, బడంగ్‌పేట్ అల్మాస్‌గూడ తిరుమలనగర్‌లలో జరిగిన బోనాల ఉత్సవాలకు హాజరై గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

**బడంగ్‌పేట్‌లో...** బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ బడంగ్‌పేట్‌లోని పోచమ్మ, మహంకాళమ్మ ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బంగారు అనితారాణి ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, రామోజు అమితా శ్రీశైలం చారితోపాటు సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బందోబస్తును పరిశీలించిన డిసిపి సాయిశ్రీ...** బోనాల సందర్భంగా ఎల్‌బి నగర్ డిసిసి సాయిశ్రీ బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లలోని వివిధ ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి బందోబస్తును పరిశీలించారు. బడంగ్‌పేట్ పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్‌రెడ్డి, సామ సంజీవరెడ్డి, భీమిడి జంగారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**లాల్‌దర్వాజా బోనాల్లో పారిజాత...** పాతబస్తీ లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని బోనాల పండుగ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆమెను శాలువాతో సన్మానించారు.

# విద్యార్థులు పోటీతత్వం కలిగి ఉండాలి



విద్యార్థులనుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**ఉప్పల్, జూలై 16 ప్రభాతవార్త :** విద్యార్థులు పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, ఆదర్శం, సమిష్టి కృషి, జాతీయత భావంతో ముందుకు సాగాలని సైబారాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామంతాపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపల్ డా. సల్లారం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి నాయకుల నియామకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రాంకీ ఎన్వీరో ఇంజనీర్స్ అధినేత గౌతంరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గుస్తీ నోరియా, శ్యాంమోహన్, అప్నేందర్‌బాబు, మర్రి అధిత్యరెడ్డి, జలగం వెంకట్రావ్, స్కంద బాలి, అశ్విన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో నాయకత్వం భావితరాలకు వారిధిలాంటిదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. పోటీతత్వం, ఆరోగ్యవంతమైన వాతావరణం కలిగి బాధ్యతతో కూడిక క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థి నాయకుల నియామకోత్సవం సందర్భంగా విద్యార్థి నాయకులు మహ్మద్ ఉమేద్ ఇక్బాల్ ఖలీద్, విద్యార్థి నాయకురాలిగా అలేఖ్య కందు బృందం నాయకత్వం వహించారు. త్రివిధ దళాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు కవాతు నిర్వహించారు. విద్యార్థుల నుంచి సైబారాబాద్ సిపి గౌరవ వందనం స్వీకరించారు. ప్రిన్సిపల్ డా.సల్లారం నరసింహారెడ్డి ఈ ఏడాదిలో జరిగిన పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక సమర్పించారు. కొత్తగా నియమతులైన విద్యార్థి నాయకులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం: ఎమ్మెల్యే మంచిరెడ్డి

**తుర్కయాంజాల్, జూలై 16 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు రంగారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి సాగర్ రహదారి నుంచి నాదర్‌గుల్‌వరకు రూ. 18కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న నూతన బీటి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రూ. 18 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు ద్వారా అనేక కాలనీలకు రహదారి సమస్య తీరుతుందని అన్నారు. 33 ఫీట్ల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, బిఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ రామావత్ కల్యాణ్ నాయక్, కౌన్సిలర్లు, ఆర్ అండ్ బీ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపాలిటి డీఈ సత్యనారాయణ, ఏఈలు రంజిత్, గుణాకర్, మున్సిపాలిటి బిఆర్‌ఎస్ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి, నాయకులు కందాడి లక్నారెడ్డి, మేతర అంజయ్య, పోరెడ్డి నర్సింహ్మారెడ్డి, కందాడి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిటకిటలాడిన అమ్మవారి దేవాలయాలు



చంపాపేటలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఇతర నాయకులు



పూజలు నిర్వహిస్తున్న బిక్షపతియాదవ్ తదితరులు
చిత్రంలో బోనం తీసుకువెళ్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 16 ప్రభాతవార్త:** చంపాపేట, లింగోజిగూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ డివిజన్‌లలో బోనాల పండుగన సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చంపాపేటలోని నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయాలను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, సామ స్వప్న సుందర్ రెడ్డి, నాయకులు నల్ల రఘుమారెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**సైదాబాద్ విష్ణునగర్‌లో...** ఐఎస్‌సదన్‌డివిజన్ విష్ణునగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయం బోనాల పండుగ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కడారి బిక్షపతి యాదవ్, నిర్వాహకులు కృష్ణయాదవ్, వినయ్‌కుమార్, అంజిరెడ్డి, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**ఐఎస్ సదన్ డివిజన్‌లో...** ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి డివిజన్‌లోని వివిధ దేవాలయాలను సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాలు తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.

**మనోహర్‌నగర్ కాలనీ పార్కులో...** ఐఎస్‌సదన్‌డివిజన్‌లోని మనోహర్‌నగర్ కాలనీ పార్కులోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# మలక్‌పేటలో ఘనంగా బోనాల ఉత్సవాలు



ఆలయాన్ని దర్శించుకున్న చీకోటి ప్రవీణ్‌కుమార్
పూజల్లో పాల్గొన్న యాదగిరి, రాజేశ్వర్‌రావు తదితరులు



మంత్రి తలసానిని సన్మానిస్తున్న సామ ప్రభాకర్‌రెడ్డి తదితరులు



పూజలు నిర్వహిస్తున్న తీగల సునరితరెడ్డి, అజిత్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, జూలై 16 ప్రభాతవార్త :** మలక్‌పేటలో ఘనంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మలక్‌పేటలో శ్రీ పోచమ్మ దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్దలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. దేవాలయంలో చీకోటి ప్రవీణ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తులసి సురేష్‌కుమార్, పిటి శంకర్‌ముదిరాజ్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, చౌకి రవికుమార్, టిన్నుసింగ్, చౌకి రాజు, పగిళ్ల నర్సింగ్, వెంకటేష్, నరేందర్ ముదిరాజ్, శ్రీధర్, రాజేష్‌పటేల్, రాధిక, డాక్టర్ ఉమారెడ్డి పాల్గొన్నారు.

**సామ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో...** గడ్డిఅన్నారంలో మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డిఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు విచ్చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛాలను అందజెసి సన్మానించారు.

**రాజరాజేశ్వరి ఆలయంలో...** మూసారాంబాగ్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకంటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి రాజేశ్వర్‌రావుల ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవాలకు భక్తులు హాజరై బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌యాదవ్, నర్సింహ్మా, విశాల్, అర్చకులు దేశపతి నాగరాజుశర్మ, జంగంగౌడ్, కృష్ణగౌడ్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ధర్మరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**పోచమ్మ ఆలయంలో...** మూసారాంబాగ్ సాయినగర్‌లోని శ్రీ పోచమ్మ ఆలయంలో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి, నాయకులు తీగల అజిత్‌రెడ్డి, గౌర శశిధర్‌లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండి అనిల్‌కుమార్‌ముదిరాజ్, నందు, రవీందర్‌రెడ్డి, రాజేష్, వినాయకన్, శ్రీకాంత్, అమిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లపోచమ్మ ఆలయంలో...** మూసారాంబాగ్ శ్రీపురంకాలనీలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఆలయ నిర్వాహకులు సబ్బి నరహరిరావు ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.